లోక్ అదాలత్‌లో చెక్ బౌన్స్ కేసులను రాజీ చేసుకోవాలి

-కొడంగల్ మున్సిఫ్ కోర్టు ప్రథమశ్రేణి న్యాయమూర్తి బి.శ్రీరాం

కొడంగల్, మే 6, ప్రభాతవార్త:

కొడంగల్ కోర్టు పరిధిలో గతంలో నమోదైన చెక్ బౌన్స్ కేసులను రాజీ చేసుకోవాలని కొడంగల్ మున్సిఫ్ కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి బి.శ్రీరాం అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జూన్ 9వతేదినుంచి 14వరకు ప్రత్యేకంగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రూ.5లక్షల లోపు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయిన వాటికి గతంలో కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు. ఈకేసులను ప్రత్యేక లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకోవాలన్నారు. చెక్‌బౌన్స్ కేసులవిషయంలో కాంప్రమైజ్ ఫీజు తీసుకోవడం లేదన్నారు. ఇరువర్గాల అంగీకారంమేరకు కేసు పరిష్కరించనున్నట్లు తెలిపారు. బ్యాంకులకు సంబంధించిన చెక్ బౌన్స్ కేసుల్లో కూడా రాజీచేసుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో మొదటిసారి చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించడానికి ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

గ్రామీణ రహదారులకు మహర్దశ

షాబాద్, మే 6, ప్రభాతవార్త:

గ్రామీణ రహదారులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సర్దార్‌నగర్ మార్కెట్‌కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి అన్నారు. షాబాద్ మండలపరిధిలోని ఎట్లఎర్రపల్లి వద్ద వాగుపై రూ.2 కోట్లతో నిర్మించే వంతెన పనులను మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినహామీలను నెరవేర్చుతుందన్నారు. వాగుపై వంతెనలేక వర్షాకాలంలో వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని, బిడ్జినిర్మాణంతో ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు తొలగుతాయని అన్నారు. పనులను ముమ్మరంగా చేపట్టి వానాకాలం వచ్చేలోగా వంతెనను నిర్మిస్తామని చెప్పారు. వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించినందుకు సిఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి పామెన భీంభరత్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్దార్‌నగర్ ఏఎంసి డైరెక్టర్ నర్సింహులు, అమరేందర్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కిష్టయ్య, ప్రవీణ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయరహదారిపై వంతెనలు నిర్మించాలని వినతి

కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి వినతిపత్రం అందజేస్తున్న ఎంపి రాజేందర్

ఘట్‌కేసర్, మే 6, ప్రభాతవార్త:

హైదరాబాద్-భూపాలపట్నం జాతీయరహదారి (163)పై పలుచౌరస్తాల్లో వంతెనలు నిర్మించాలని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి కేంద్ర ఉపరితల రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీని కోరారు. అంబర్‌పేట్ మున్సిపల్ మైదానంలో జరిగిన అంబర్‌పేట్ వంతెన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి గడ్కరీని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌తో కలిసి వంతెన కోసం సుదర్శన్‌రెడ్డి వినతిప త్రం అందజేశారు. 2018 సంవత్సరంలో ప్రారంభమైన ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులకుసంబంధించి గత, ప్రస్తుత ప్రభుత్వాలు నిర్లక్ష్యంచేసి రహదారికి ఇరువైపులా యుటిలిటీస్ (మంచినీటి, డ్రోన్ పైపులైను, విద్యుత్ స్తంభాలు) షిఫ్టింగ్ చేయాలని, భూసేకరణ ప్రక్రియలో జాప్యం చేయడం కారణంగా వంతెన నిర్మాణం నత్తనడకన సాగుతుందని కారిడార్ పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జాతీయరహదారిపై కొర్రెముల, జోడిమెట్ల చౌరస్తాలలో వాహనాల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఉమ్మడి ఘట్‌కేసర్ మండలంలో విస్తరిస్తున్న కాలనీలు, పెరుగుతున్న జనాభాతో వాహనాల రద్దీ పెరిగిపోతుందని తెలిపారు. సాంకేతిక విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థుల రాకపోకలతో వరంగల్ వైపు ఉన్న ఆధ్యాత్మిక క్షేత్రాలు యాదగిరిగుట్ట, స్వర్ణగిరి క్షేత్రాలతో జాతీయరహదారి(163)పై వాహనాలరద్దీ నెలకొందని కొర్రెముల, జోడిమెట్ల జంక్షన్ల వద్ద నూతనంగా ఫ్లైఓవర్లు నిర్మాణం చేయాల్సిన అవసరం పరిశీలించి అధికారులు ఆదేశాలు ఇవ్వాలని సుదర్శన్‌రెడ్డి మంత్రి నితిన్‌గడ్కరీకి విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

-స్టేట్ హౌసింగ్ ఎండి గౌతమ్‌కుమార్ ఐఏఎస్

-సంగాయిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

దుద్యాల్, మే 6, ప్రభాతవార్త:

ప్రభుత్వం నిర్ధారించిన నిబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇళ్ల ను నిర్మించాలని స్టేట్ హౌసింగ్ ఎండి గౌతమ్‌కుమార్ ఐఏఎస్ అన్నారు. మండల పరిధిలోని సెలెక్టెడ్ గ్రామమైన సంగాయిపల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ను కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లనిర్మాణం పూర్తిగా ఆన్లైన్ ప్రక్రియ అన్నారు. ఎలాంటి అవకతవకలకు అవకాశంలేదని లబ్దిదారులకు వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం ప్రారంభ దశ పునాది నుండి బేస్మెంట్, రూఫ్ లెవల్, లెంటల్ లెవెల్, స్లాబ్ లెవెల్ వంటి వివిధ దశలలో అమౌంట్ విడుదల కాన న్నట్లు తెలిపారు. సంగాయిపల్లి గ్రామంలో 62 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 12 మంది లబ్దిదారుల ఇళ్లు బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసుకున్నాయి. ఒక్కొక్కరికి రూ.1లక్ష చెక్కులు కూడా అందుకున్నారు. 22 ఇళ్లు పునాది దశలో ఉన్నాయి. మిగతా 28 ఇళ్ల నిర్మాణానికి ముగ్గు వేసినట్లు లబ్దిదారులు తెలిపారు. దుద్యాల్ మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జోరుగా సాగుతుంది. కార్యక్రమంలో హౌసింగ్ డిఈ చందర్‌నాయక్, డిఎల్పివో శంకర్‌నాయక్, దుద్యాల్, కొడంగల్ ఎంపిడివోలు మహేష్ కుమార్, ఉషశ్రీ, ఎంపివో సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి గ్రామస్థులు మైనుద్దీన్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కబ్జాచేస్తే క్రిమినల్ కేసులే

-మొయినాబాద్ తహసీల్దార్ కె.గౌతమ్‌కుమార్

-అక్రమ దారి బంద్, చిల్కూర్ అజీజ్‌నగర్ రెవెన్యూల్లో అక్రమ కట్టడాల కూల్చివేత

జెసిబితో ప్రభుత్వ భూమిలో నిర్మించిన నిర్మాణాన్ని తొలగిస్తున్న ఆర్ఐ రాజేష్

మొయినాబాద్, మే 6, ప్రభాతవార్త:

ప్రభుత్వ భూముల జోలికి వచ్చి అక్రమంగా కబ్జాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తప్పవని మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్ ఎచ్చరించారు, మొయినాబాద్ మున్సిపాలిటీలోని చిల్కూర్, అజీజ్‌నగర్ రెవెన్యూలో అక్రమంగా కబ్జాలుచేసి నిర్మాణాలు చేపట్టిన వాటిని పోలీసుల సహాయంతో ఎమ్మార్వో గౌతమ్‌కుమార్ అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే చిల్కూర్ రెవెన్యూలో సర్వేనెం 457లో అక్రమంగా నిర్మిస్తున్న పెడ్డును కూల్చివేసిన అధికారులు ఒక ప్రైవేట్ ఫామ్ హౌస్‌కి వేసిన రోడ్‌ను జెసిబి సహాయంతో మూసివేసారు. అలాగే మధ్యాహ్నం అదనపు గిర్దవర్, రాజేష్ నేతృత్వంలో అజీజ్‌నగర్ గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెం 49లో సుమారు ఎకరం భూమిలో నిర్మిస్తున్న రెండుగదులను జెసిబి సహాయంతో కూల్చివేసారు. ఈసందర్భంగా తహసీల్దార్ గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ మొయినాబాద్ మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడితే ఎంతటివారైనా కఠిన చర్యలు, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు, చిల్కూర్, అజీజ్‌నగర్ రెవెన్యూల్లో నిర్మాణాలను కూల్చివేసామని, మండలంలో ఎక్కడా ప్రభుత్వ భూములు కబ్జా జరిగాయని సమాచారం ఇచ్చినా, ఎంతటి నిర్మాణాలు చేపట్టినా తొలగించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో గిర్దవర్ రాజేష్, రెవెన్యూ సిబ్బంది భాస్కర్, బాలక్రిష్ణ, ఎల్లయ్య, వాటర్ వర్క్స్ సిబ్బంది రాజ్‌కుమార్, మొయినాబాద్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

బురదనీటితో వాహనాలకు ఇబ్బందులు

ఎదులాబాద్ రోడ్డు పక్కన వియుపి వద్ద బురదనీరు

ఘట్‌కేసర్, మే 6, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ రోడ్డులో వియుపి వద్ద బురదనీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్-భూపాలపట్నం జాతీయరహదారి వద్ద ఎదులాబాద్ వైపు వెళ్లేందుకు అండర్ పాసు దారి నిర్మించి వియుపిలో వర్షం నీరు నిలిచిపోకుండా పైపులైన్ వేసి ఎరుమల్లెవాగులో కలిపారు. ఎదులాబాద్ నుంచి జాతీయరహదారి ఎక్కడానికి ఉన్న రోడ్డుపై గుంతలు పడి వర్షం పడిన సమయంలో బురదనీరు చేరుతుంది. దీంతో వాహనదారులు, పాదచారులు రోడ్డుపై వెళ్లడానికి అవస్థలు పడుతున్నారు. జాతీయరహదారి నిర్వహణ చూస్తున్న సంస్థ అధికారులు, మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఇక్కడ గత కొన్ని సంవత్సరాలుగా బురదనీటితో ఇక్కట్లకు గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడ బురదనీరు చేరకుండా మరమ్మతు పనులు చేసి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

అర్హులైన వారికే రాజీవ్ యువ వికాసం పథకం లబ్ది

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

-కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించిన కలెక్టర్

కమిషనర్లు, ఎంపిడిఓలతో సమీక్షాసమావేశం నిర్వహించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 6, ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజీవ్ యువవికాసం పథకం లబ్ది చేకూరేలా అధికారులు దరఖాస్తులను పరిశీలించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. మంగళవారం మేడ్చల్‌జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమశాఖ అధికారులతో, మున్సిపల్ కమిషనర్లతో, ఎంపిడిఓలతో రాజీవ్ యువ వికాసం పథకం అమలుకోసం సమీక్షాసమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధికల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం అర్హులైన యువతకు లబ్ది చేకూర్చాల్సిన అవసరం ఉందన్నారు. మండలాలవారీగ ఎన్ని దరఖాస్తులు వచ్చినాయి, వాటిలో పరిశీలించినవి ఎన్ని అని కలెక్టర్ అడిగితెలుసుకున్నారు. పరిశీలనలో ఎన్ని ఎలిజిబిలిటీ ఉన్న దరఖాస్తులను బ్యాంకర్స్ లాగిన్‌లోకి పంపాలని, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయని అవసరమైన సర్టిఫికెట్ల కోసం అభ్యర్థులకు ఫోన్ చేసి తెప్పించుకుని బ్యాంకర్స్ లాగిన్‌లోకి పంపాలని అన్నారు. పూర్తి అర్హతలేని దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టాలని, ఏవి కూడా రిజెక్ట్‌చేయవద్దని కలెక్టర్ స్పష్టంచేశారు. బ్యాంకర్స్ తప్పనిసరిగా సిబిల్ స్కోర్ వెరిఫై చేయాలని సూచించారు. ఇందులో మొదటి, రెండవ కేటగిరీలకు సిబిల్‌స్కోర్ అవసరంలేదని, 3,4 కేటగిరీల్లోని దరఖాస్తులను మాత్రం తప్పకుండా సిబిల్ స్కోర్ పరిశీలించాలన్నారు. ఒక మున్సిపాల్టీవి వేరే మున్సిపాల్టీలోకి అదేవిధంగా ఒక వర్గానికి సంబంధించినవి వేరొక వర్గంలోకి దరఖాస్తు వచ్చి ఉంటే వాటిని వెంటనే సంబంధిత మున్సిపాల్టీకి సంబంధిత వర్గాలకు ఆన్‌లైన్‌లో పంపాలన్నారు. ఎంపికైన దరఖాస్తుల సెలెక్షన్స్ లిస్టులను వెంటనే అధికారులకు పంపాలని సూచించారు. వచ్చినవి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను మండలాలవారీగా కలెక్టర్ పరిశీలించారు. ఈప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకరాగా అవసరమైన సలహాలను, సూచనలను కలెక్టర్ అధికారులకు ఇచ్చారు. దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని, దరఖాస్తుల ఎంపిక ప్రక్రియలో పూర్తి బాధ్యత అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆతరువాత ఇందిరమ్మ ఇళ్ల పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్లపథకంలో భాగంగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతంగా చేయాలని కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఏరోజుకారోజు లబ్దిదారులజాబితాను ఆన్‌లైన్‌లో తనకు పంపాలని కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో జడ్పి సిఇఓ కాంతమ్మ, డిఆర్‌డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్‌కుమార్, బిసి సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ఎస్సీకార్పొరేషన్ ఇడి బాబు మోసెస్, ఎల్‌డిఎం, హౌజింగ్ ఈడి రమణమూర్తి, మున్సిపల్ కమిషర్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ గౌతమ్

-ధర్మారంలో భూభారతి ఫైలట్ ప్రాజెక్ట్

కీసర, మే 6, ప్రభాతవార్త:

భూభారతి చట్టం ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు అన్నారు. మేడ్చల్ జిల్లా కీసర మండలం ధర్మారం గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. రెవెన్యూ సదస్సు నిర్వహణకు చేసిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడి వారిసమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తిచేశారు. రైతుల అందించిన దరఖాస్తులను, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి అధికారులకు పలుసూచనలు చేశారు. ఆర్జీలు సమర్పించేందుకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూసంబంధిత సమస్యలు ఉన్నవారు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్‌డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ధరణిలో పెండింగ్ ఉన్నవా, లేవా అని ముందుగా అడిగి తెలుసుకొని, ధరణిలో పెండింగ్‌లో ఉంటే ధరణిలో ఉన్న నంబర్ ఆదరఖాస్తుపై వేసి ఆన్‌లైన్‌లోనే వాటిని పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులను సమ స్యలవారీగా విడివిడిగా బంచ్‌లుగా చేసుకోవాలన్నారు. దరఖా స్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అను వుగా ఉన్నవాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను కీసర మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. అనంతరం నర్సంపల్లిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సద స్సును కూడా పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈసదస్సులో లాఆఫీసర్ చంద్రావతి, కీసర ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ అశోక్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

స్థానిక నేతల నిర్లక్ష్యమే మహేశ్వరం వెనుకబాటుకు కారణం

మహేశ్వరం, మే 6, ప్రభాతవార్త:

రంగారెడ్డి జిల్లాలో పాత తాలుకాకేంద్రాల్లో ఒకటైన, మహేశ్వరం ప్రాంతం వెనుకబాటుకు ప్రధానకారణం స్థానిక నాయకుల నిర్లక్ష్యమే అంటూ సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మహేశ్వరం నుండి ఎంపిపిలుగా గెలువడం తప్ప వాళ్లు మహేశ్వరం ప్రాంతానికి పెద్దగా తెచ్చిందంటూ ఏమీ లేదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. బయటి వ్యక్తులపై విమర్శలు చేసే కంటె స్థానిక వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈప్రాంతము నుంచి చిన్నచితక పదవుల్లో ప్రజా ప్రతినిదులుగా ఎంపికైన తర్వాత ఈప్రాంత ప్రజల జీవన స్థితిగతులు. స్థానికంగా ప్రజలకు ప్రభుత్వానికిమధ్య వారధిగా ఉంటూ ఈప్రాంతానికి రావలసిన నిధులు, విధులపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడమే మహేశ్వరం ప్రాంతానికి పెద్ద దురదృష్టంగా పేర్కొంటున్నారు.

మహేశ్వరమంటేనే మహా నగరంగా మార్చుతామని స్థానిక శాసనసభ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌పార్టీ నాయకులతోపాటు ప్రధాన రాజకీయ పార్టీలైన బిఆర్ఎస్, బిజెపిపార్టీల నాయకులు ఈప్రాంతానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని పదేపదే ఎన్నికల ప్రచారంలో ఎడాపెడా వాగ్దానాలు ఇచ్చారు. ఈప్రాంతా నికి రావల్సిన ప్రాజెక్టులు రాకపోవడంతోపాటు, ఉన్నవాటినే ఇక్కడినుంచి ఎత్తివేస్తుంటే ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులు కేవలం తూతూ మంత్రంగా మాట్లాడుతూ సమాధానాలు ఇవ్వకుండా కాలయాపనచేస్తున్నారు. ఇలాంటి స్వార్థపూరితమైన కొంత మంది నాయకుల నిర్లక్ష్యం కారణంగా మహేశ్వరం అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మారింది. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ ప్రాంత వాసి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు కీలక భూమిక పోషించిన నాటి హోంశాఖ మాజీమంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ నాడు కొత్తగా శాసనసభ నియోజకవర్గాల డిలిమిటేషన్ సమయంలో మహేశ్వరం నియోజకవర్గం ఏర్పాటు కోసం కీలక భూమిక పోషించారనడంలో సందేహం లేదు.

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భారీగా తుక్కుగూడ తదితర ప్రాంతాల్లో ప్రాజెక్టులు వచ్చినప్పటికీ అనుకున్నంతగా అభివృద్ధిలో ముందుకు పోలేకపోయామనే అభిప్రాయం ఉంది. ఫ్యాబ్‌సిటీ భూముల్లో ప్రభుత్వానికి రైతులకు మధ్య జరిగిన చర్చలు నాడు ఫలించకపోవడం, రైతులు కోర్టులను ఆశ్రయించడంతో అనేకప్రాజెక్టులు అర్థాంతరంగా నిలిచిపోవడం, మరి కొన్ని ప్రాజెక్టులు ఇతరప్రాంతాలకు వెళ్లడం జరిగింది. కొంత మంది స్థానికంగా ఆయాపార్టీలో కీలకభూమిక పోషిస్తున్న రాజకీయ నాయకులు మండల స్థాయిలో హల్‌చల్ చేస్తున్నారే తప్ప ఈప్రాంతానికి, ఇక్కడిప్రజలకు దీర్ఘకాలికంగా కావలసిన సదుపాయాలు సమకూర్చుకపోవడం, నాయకులమధ్య ఐక్యత లేకపోవడం ఒక పార్టీమీద ఇంకొకపార్టీ నాయకులు విమర్శలు చేసుకోవడమే కాని, ప్రాంతంకోసం కలిసి పనిచేద్దామనే వారే కరువయ్యారు.

ఇక్కడ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, జడ్పిటిసి సభ్యులు, ఎంపిపిలుగా అనేక రాజకీయపార్టీల నాయకులు ప్రాతినిధ్యం వహించారు. మహేశ్వరంలో టిడిపి, కాంగ్రెస్ చివరకు బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఎంపికయారు. బిజెపి పార్టీ నాయకులు కూడా అనేక గ్రామాల్లో కీలక పదవులు గెలుచుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీవో కార్యాలయం నియోజకవర్గంలోనే, నియోజకవర్గం పేరుమీదనే కొనసాగుతున్నాయి. మహేశ్వరంలో మాత్రం భిన్నంగా కందుకూర్‌లో ఆర్డీవో కార్యాలయాన్ని ఏర్పాటుచేయడం వల్ల ఈప్రాంత నాయకుల నిర్లక్ష్యం అడుగడుగునా కనిపించింది.

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మహేశ్వరం నుంచి ప్రాతినిధ్యం వహించి నాడు హోంమంత్రిగా కొనసాగిన మాజీమంత్రి పి. సబితాఇంద్రారెడ్డితో కాంగ్రెస్‌పార్టీ నాయకుల పోరాటం వల్లనే నాడు తుక్కుగూడకు తరలిపోవలసిన బస్సు డిపోను మహేశ్వరం తీసుకరావడం జరిగింది.

జిల్లాలోనే మహేశ్వరం డిపో ప్రయాణికులను చేరవేయడంలో ముందువరసలో ఉందనే ప్రశంసలు వస్తున్నాయి. ఇకనైనా అన్ని రాజకీయపార్టీల నాయకులు తుమ్మితే పోయే పదవులను త్యజించి ఈజిల్లావాసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినిపించే విధంగా ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలాన్ని పూర్తిగా విలీనం చేసే విధంగా కొనసాగుతున్న జెఎసిలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దత్తత చట్టబద్ధంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

దత్తత ధృవపత్రాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్, మే 6, ప్రభాతవార్త:

పిల్లలులేని దంపతులు చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఇంటర్ కంట్రీ (ఇటలీ) తల్లిదండ్రులకు మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ పరిధిలోని వికారాబాద్ శిశుగృహలో పెరుగుతున్న ఎనిమిది సంవత్సరాల అబ్బాయిని ఇటలీకు చెందిన దంపతులకు దత్తత ఉత్తర్వుల ను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, చట్ట పరంగా కాకుండా చట్టానికి వ్యతిరేకంగా పిల్లల ను తీసుకుంటే చట్టరీత్యా నేరమని, పిల్లల ను దత్తత తీసుకోవాలంటే జిల్లా సంక్షేమశాఖ పరిధిలోని శిశుగృహ వికారాబాద్‌లో సంప్రతించాలని కలెక్టర్ సూచించారు. దత్తత స్వీకరణలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారిణి జయసుధ, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ వెంకటేశం, బిఆర్బికోఆర్డినేటర్ కాంతారావు, డిసిపిఓ శ్రీకాంత్, శిశుగృహ మేనేజర్ శోభారాణి పాల్గొన్నారు.

భూభారతి సదస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-ఆర్డీవో వాసుచంద్ర

భూభారతి రెవె న్యూ సదస్సులో మాట్లాడుతున్న ఆర్డిఓ వాసుచంద్ర

ధారూరు, మే 6, ప్రభాతవార్త:

భూభారతి రెవె న్యూ సదస్సు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వికారా బాద్ ఆర్డీఓ వాసుచంద్ర అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంపల్లి, కాచారం గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవె న్యూ సదస్సు ను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమికి సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్నా రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆయనతోపాటు కోట్‌పల్లి తహసీల్దార్ శ్రీనివాస్, ధారూర్ తహసీల్దార్ సాజిదాబేగం, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్, ఆర్ఐ స్వప్న, సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్, రెవె న్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూభారతి రెవె న్యూ సదస్సులో 24 ఫిర్యాదులు..

మండల పరిధిలోని అంపల్లి, కాచారం గ్రామాలలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవె న్యూ సదస్సులో మొత్తం 24 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ సాజిదాబేగం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, బుధవారం మండలపరిధిలోని అల్లాపూర్, అల్లిపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్నామని ప్రజలకు ఏమైనా భూమికి సంబంధించి సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఇందిరమ్మ ఇళ్లు పేదలకు అందేనా...?

-అధికార పార్టీ నాయకుల చేతికి ఇందిరమ్మ ఇళ్ల జాబితా

-పేదలకు ఇస్తారా ? పార్టీ కార్యకర్తలకు ఇస్తారా ?

పూరి గుడిసెలో జీవిస్తున్న దుద్యాల మ్యాదరి చెంద్రయ్య కుటుంబం

దుద్యాల్, మే 6, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజలకు మొదట గుర్తుకు వచ్చేది ఇందిరమ్మ ఇళ్లు. ప్రతి పేదవాడికి సొంతింటి కలన ు సాకారం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందున్నది అనడంలో ఎలాంటి సందేహంలేదు. ఇదంతా గతంలో పాలించిన కాంగ్రెస్ పాలకుల ప్రభుత్వం. కానీ ప్రస్తుతం మాత్రం అలాకాదు. ఏ పథకం అమలు చేయాలన్నా అనేక రకాల నిబంధనలు పెడుతుందని దీంతో చాలామంది అర్హులు పథకాలకు దూరమవుతున్నారని ప్రజలు పార్టీపై కోపంతో ఉన్నారు. ఇటీవల ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేసిన పంచాయతీ కార్యదర్శులు వారి వివరాలు వారు ఉన్న ప్రస్తుత ఇంటి స్థితిని ఆన్లైన్లో నమోదు చేసుకుని, పూర్తి వివరాలు ప్రభుత్వానికి అందించారు. అయితే ఇందిరమ్మ ఇళ్

భక్తిశ్రద్ధలతో మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న స్థానిక భక్తులు.

మెహదీపట్నం, మే 6, ప్రభాతవార్త : శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. కార్వాన్ హనుమాన్ స్ట్రీట్ లోని శ్రీ పంచముఖ బ్రహ్మ దేవాలయంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు మంగళవారం భక్తి శ్రద్ధలతో ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా దేవాలయంలో మొదటి రోజు కలశ పూజ, గణేశ పూజ, అంకురార్పణం, ధ్వజారోహణం, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి అష్టోత్తర శతనామావళి సహిత హృదయ పుష్పాంజలి, కళ్యాణం, ప్రసాద వితరణ, ఊరేగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆరాధన మహోత్సవాలలో స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో హనుమాన్ స్వీట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నామని రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల భాస్కర్, సలహాదారులు ఆర్ ప్రేమ చారి, ట్రెజరర్ లు ఆర్.రమేష్ చారి, అనంత చారి లతో పాటు స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆటో వాళ్ళతో కార్పొరేటర్ ముఖాముఖీ

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్‌రెడ్డి

సంజీవరెడ్డి నగర్ మే 6 ప్రభాతవార్త: సనత్ నగర్ వెల్ఫేర్ గ్రౌండ్‌లో ఏ ఎంఎఐ హెచ్ చంద్రశేఖర్ రెడ్డి అధ్వర్యంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్‌రెడ్డి గార్బేజ్ ఆటో వాళ్ళతో ముఖా ముఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొన్ని కాలనీలో చెత్తను సరిగ్గా తీయడం లేదని, సమయం పాటించడం లేదని రెండు, మూడు రోజులకు చెత్తా చాలా అవుతుందని, అనేక రాకల వ్యాధులకు గురౌతున్నామని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి రోజు గార్బేజ్ వాళ్లు విధులు నిర్వహించాలని, లేక పోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మీర్జాఖలీల్, బేగ్ నోముద్దీన్, పురుషోత్తం, షమీముల్లా, నాగరాజు, జిహెచ్ఎంసి సూపర్ వైజర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై కార్పొరేటర్ రోజాదేవి పాదయాత్ర..

వివేకానంద నగర్ కాలనీ, మే 6, ప్రభాతవార్త: శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని కమల ప్రసన్న నగర్ కాలనీలో జిహెచ్ఎంసి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు అధికారులతో కలిసి ప్రజా సమస్యలపై మంగళవారం కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చే ప్రతీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేదుకు సబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కమల ప్రసన్న నగర్ రోడ్ నెంబర్ 12, 13లలో సివరేజ్ లైన్‌లు చిన్నవిగా ఉండడం తరచుగా వారానికి ఒకసారి మురుగునీరు రోడ్డుపైకి రావడం మాన్యువల్స్ క్లీన్ చేయడం జరుగుతున్నందున కొత్తగా వన్ ఫీట్ లైను వేయవలసి ఉన్నదని, వీటి కొరకు నిధులు మంజూరు చేయిస్తామన్నారు. అలాగే సిమెంట్ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని కాంట్రాక్టర్‌తో మాట్లాడి వీలైనంత తొందరగా ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరగా రోడ్డు పనులు చేపట్టాలని జిహెచ్ఎంసి అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డబ్ల్యుఎస్ ఎస్‌బి మేనేజర్ ప్రియాంక, జిహెచ్ఎంసి నిఖిల్, కాలనీ అధ్యక్షులు శేఖర్, రాఘవులు, ఆంజనేయులు, రాజు, శ్రీశైలం గౌడ్, రాము, తిరుపతి, బండప్ప తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో బిజెపిని మరింత బలోపేతం చేస్తా

-డివిజన్-2 అధ్యక్షులుగా సూరెడ్డి వినయ్ రెడ్డి

అత్తాపూర్ మే 6,ప్రభాతవార్త : మైలార్‌దేవ్ పల్లి డివిజన్ 2 అధ్యక్షులుగా సూరెడ్డి వినయ్ రెడ్డి ఎన్నియ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నాకు బాధ్యతలు అప్పగించినా జిల్లా ప్రెడెంటెంట్ రాజ్ భూపాల్ గౌడ్ , నియోజకవర్గ ఇంచార్జీ శ్రీనివాస్ రెడ్డి , మల్లారెడ్డి , వై శ్రీధర్ , జే రవి ,మల్లేష్ యాదవ్ , కొమరయ్య వినయ్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ముందు నుండి ఎబివిపిలో రెండు సార్లు అసెంబ్లీ కన్వీనర్ మరియు బిజెవైఎంలో రెండు సార్లు అసెంబ్లీ కన్వీనర్ చేశానని తన పనినీ చూసి పార్టీ మరియు పార్టీ నాయకులు గుర్తించి ఈ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ లో పార్టీ ని మరింతా బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ప్రతి ఒక్కరూ కలుపుకొని పార్టీ గెలుపే లక్ష్యంగా ముందు సాగుతానని పేర్కొన్నారు.

చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావును కలిసిన బిసి ఉద్యోగుల సంఘం

హైదరాబాద్, మే 6,ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా నియమితులైన రామకృష్ణారావును తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం .చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మర్యాదపూర్వరంగా కలిసింది. సెక్రటేరియట్ లో సిఎంఛాంబర్‌లో రామకృష్ణారావును కలిసి శాలువా బొకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిసి ఉద్యోగుల సమస్యలను వివరించారు. మరి ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన నగదు బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. మెడికల్ రియంబర్స్ మెంట్‌ను చెల్లించి చిన్న జీతాలు పొందుతున్న ఉద్యోగులకు అండగా వుండాలని కోరినట్లు చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రమా, సలహాదారులు సుంకరి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్స్ రామ రాజు వర్మ, శ్రీనివాస్ , కార్యదర్శి మహేంద్ర సాగర్ జగన్ పాల్గొన్నారు.

సిబిఐ కోర్టు సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా ప్రకటించటం పట్ల హర్షం

మైలార్‌దేవ్‌పల్లి, మే 6 ప్రభాతవార్త : ఓబులాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా ప్రకటించడంపై మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్ ఎస్.వెంకటేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓబులాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా ప్రకటించటం పట్ల తెలంగాణ యావత్తు హర్షం వ్యక్తం చేస్తున్నదని తెలియజేశారు.సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముఖి చందా రమేష్ ముదిరాజ్,రాము యాదవ్,రాజేస్ యాదవ్,లక్ష్మీ అక్క,సోమ శ్రీనివాస్ గుప్తా,చిరంజీవి,ఆప్కోరాజు,సరిత.మహేష్,శ్రీ కాంత్ రెడ్డి,జగదీష్, అశోక్ కుమార్,సునీల్,భాస్కర్,వెంకట రమణ,అరుణారెడ్డి, సింహాద్రి,సున్నీ,శివ,రిషితో పాటు పలువురు పాల్గొన్నారు.

యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో నిత్య అఖండ హరినామ సంకీర్తన జరగాలి

-అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీవిజయ శంకరస్వామి

ధర్నాచౌక్, మే 6, ప్రభాతవార్త: యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో కూడా తిరుపతి తరహాలో నిత్య అఖండ హరినామ సంకీర్తన జరగాలని అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీ విజయ శంకర స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో సంకీర్తన సంప్రదాయమే సనాతన ధర్మానికి ఊపిరి అంటూ హైందవ భక్తి కళా సమ్మేళనం అన్నమయ్య కళాక్షేత్రం మరియు హిందూస్ ఫర్ ఫూరాలిటీ అండ్ ఈక్వలిటీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమ్మేళనంకు ముఖ్య అతిథిగా హాజరై విజయశంకరస్వామి మాట్లాడుతూ యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో హరినామ సంకీర్తనల నిర్వహణకు ప్రభుత్వం వెంటనే భజన బృందాలకు అవకాశం ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో హిందూ ధర్మాన్ని, సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ అవవర్చుకోవటం కోసం దేవాలయాల్లో భక్తి భావంతో కళారూపాల ప్రదర్శన ద్వారా ఆధ్యాత్మిక భావజాలాన్ని స్వామివారి భక్తుల దగ్గరకి తీసుకెళ్లటం కోసం హరినామ సంకీర్తనలు నిరంతరాయంగా నిర్వహించాలని సూచించారు. సాంప్రదాయ శాస్త్రీయ కళారీతులు, జానపద కళారీతులకు పుట్టినిల్లు అయిన తెలంగాణలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ కళారూపాల

హైందవ భక్తి కళా సమ్మేళనంలో పాల్గొన్న అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి విజయశంకరస్వామి

ప్రదర్శనలు ఇవ్వటానికి వేలాది బృందాలు, వేల మంది కళాకారులు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. వెంటనే దేవాదాయ శాఖ స్పందించి, నిత్య అఖండ హరినామ సంకీర్తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జైభారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఖదిజ్జాసి యోధ విజయవిహారం రమణ మూర్తి, బిర్లా మందిర్ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసంహాచార్యులు, భక్త రామదాసు వారసులు కంచర్ల శ్రీనివాస్, అన్నమయ్య కళాక్షేత్రం యాదగిరిగుట్ట కన్వీనర్ శిక గణేష్, మౌన స్వామి ఆశ్రమం శివస్వామి, గురుమాత దేరంగుల నారాయణమ్మ, విశిష్టాద్వైత సిద్ధాంత ప్రవర్తకులు, ఆధ్యాత్మిక ప్రవచనవేత్త దరూరి నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి చిక్కడపల్లి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

చిక్కడపల్లి, మే 6 ప్రభాతవార్త: తిరుమల తిరుక్షేత్రానికి సాక్షాత్తు ప్రతిబింభంలా నిలిచిన శ్రీ శ్రీనివాసుని కోవెల చిక్కడపల్లి ప్రాంత ప్రజలతో పాటు భాగ్యనగారినిక కొంగుబంగారమై కొలువుదీరింది. మే 12వతేదీ నుంచి 20వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని అలయం వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్ గౌడ్, కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ వివరించారు. ఆలయంలో 12న సాయంత్రం విష్వక్సేన పూజ, రక్షాబంధనము, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, రాత్రి 8 గంటలకు మహానివేదన, మంత్రపుష్పం, 13న ఉదయం పఠాధివాసము, హవనము, బ్రహ్మోత్సవాల ప్రారంభ సూచకంగా ధ్వజారోహణము ఉంటుంది. అదేరోజు సాయంత్రం 5 గంటలకు భేరిపూజ, దేవతాహ్వానము, హవనము, బలిహరణము, రాత్రి శేషవాహనసేవ ఉంటుంది. 14న పల్లకీసేవ, రాత్రి హంసవాహనసేవ, 15న ఉదయం పదిన్నరకు పల్లకీసేవ, రాత్రి గజవాహనసేవ,16న పల్లకీసేవ అనంతరం స్వామివారికి ఎదురుకోళ్లు అనంతరం కల్యాణ మహోత్సవం జరుగుతుంది. 17న పల్లకీసేవ, గరుఢవాహన వాహన సేవ, 18న రథప్రతిష్ట, స్వామివారి శృంగార రథోత్సవం, 19న ఉదయం పూర్ణాహుతి, చక్రతీర్థము, ద్వాదశారాధన, శ్రీ పుష్పయాగం, దేవతోద్వాసన ఉంటుంది. 20న ఘటాభిషేక కార్యక్రమాన్ని 81 కలశాలతో జరుగుతుంది. ఈ సందర్భంగా స్వామివారి వెండిపూత ఘటాభిషేక అష్టలక్ష్మి కలశాలను ఇవ్వడం జరుగుతుంది. అదే రోజు రాత్రి స్వామివారి శృంగార డోలోత్సవం అనంతరం వేదపండితులకు సన్మాన కార్యక్రమం ఉంటుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం అరు గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిరోజు లలిత సహస్ర, విష్ణుసహస్రనామ పారాయణాలుంటాయి.

చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వస్వామి అలయ ముఖద్వారము

మణికొండలో చెట్టు చుట్టూ ఫెన్సింగ్

("వార్త ప్రభావం")

- హర్షం వ్యక్తం చేస్తున్న తిరుమలహిల్స్ ప్రజలు

నార్సింగి, మే 6 ప్రభాతవార్త : ఏప్రిల్ 28.వ,తేదీన వార్త పత్రికలో "చెట్టును నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి" అన్న శీర్షికపై ప్రచురితమైన వార్తకు మణికొండ మున్సిపల్ అధికారులు, ఎన్విరాన్‌మెంట్ అధికారులు స్పందించారు. కొమ్మలు నరికి వేసిన చెట్టు చుట్టూ ఇనుప చువ్వలతో కంచెను వేసి, ఈ చెట్టును మరోమారు నరికితే వాల్లా చట్టం ప్రకారం... కఠినమైన చర్యలుతీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కుమార్, ఎన్వీరాన్‌మెంటల్ అధికారి సంపత్‌లు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పచ్చటి చెట్లు పెంచాలని ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవంను నిర్వహిస్తుంటే మణికొండ తిరుమల హిల్స్ కాలనీలో ఏపుగా పెరిగిన చెట్టును నరికివేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికే ఈ చెట్టును ఒకేవ్యక్తి రెండు మార్లు నరికినట్లు స్థానికులు తమకు ఫిర్యాదు చేశారని, ఇప్పుడు మేము చెట్టు చుట్టూ ఫెన్సింగ్ చేశామని, ఈ సారి చెట్టును నరికితే తగిన శిక్షను అనుభవించేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. చెట్టు వాతావరణంలోని చెడు వాయువులను తీసుకొని, ప్రాణవాయువు(ఆక్సీజన్)ను విడుదల చేస్తాయని, వాతావరణంను చల్లగా ఉంచుతాయని, భూగర్భ నీటి మట్టం పడిపోకుండా కాపాడుతాయని వివరించారు. ప్రజలందరూ చెట్టును పెంచాలని, తుంచకూడదని మణికొండ మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కుమార్ సూచించారు. మున్సిపల్ కమీషనర్, ఎన్విరాన్‌మెంట్ అధికారులు స్పందించి చెట్టు చుట్టూ ఫెన్సింగ్ వేయించడం పట్ల తిరుమలహిల్స్ కాలనీ అధ్యక్షులు అవినాశ్, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

మణికొండ తిరుమలహిల్స్‌లో చెట్టు చుట్టూ ఫెన్సింగ్ వేయించిన దృశ్యం

ప్రేమ పేరుతో యువకుడి వేధింపులు... బాలిక ఆత్మహత్య

హయత్ నగర్, మే 5 ప్రభాతవార్త : ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేయడంతో మనస్థాపంతో యువతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... హయత్ నగర్ డివిజన్ రంగనాయకుల గుట్ట కాలానీలో నివాసముండే కనిగిరి విజయ్ మరియు తిరుపతమ్మ దంపతులకు ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు ఉన్నారు. రెండవ కూతురు (14) హయత్ నగర్ లోని గవర్నమెంట్ హైస్కూల్లో 9వ తరగతి పూర్తి చేసింది. ఆరు నెలలుగా అమెను అదే కాలనీకి చెందిన పానుబోతు రోహిత్ ప్రేమ పేరుతో వేధించ సాగాడు. విషయాన్ని బాలిక తన తండ్రికి చెప్పగా ఆయన రోహిత్ తండ్రి స్వామితో మాట్లాడి కుమారుడుని మందలించాలని సూచించాడు. అయినప్పటికీ కొద్ది రోజులుగా రోహిత్ తన తమ్ముడు నూతన్ ఇంస్టాగ్రామ్ అకౌంట్ ద్వారా మీనాక్షి ఇంస్టాగ్రామ్ అకౌంట్ కి తరచుగా వీడియో కాల్స్, ఎస్ఎంఎస్ చేస్తున్నాడు. కూతురు ద్వారా విషయం తెలుసుకున్న విజయ్ మరోసారి రోహిత్ తండ్రిని హెచ్చరించాడు. ఈనెల 4న మధ్యాహ్నం రోహిత్ తన తమ్ముడు ఇంస్టాగ్రామ్ అకౌంట్ ద్వారా మీనాక్షికి ఎస్ఎంఎస్ చేయగా అదే రోజు సాయంత్రం విజయ్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ నెల 5న దగ్గరి బంధువు చనిపోవడంతో విజయ్ భార్యతో కలిసి మహబూబ్ నగర్ జిల్లా మానజీపేట కి వెళ్ళి రాత్రికి తిరిగి వచ్చారు. ఆ సమయంలో రోహిత్ ఇంటికి వచ్చాడాని... తనని ప్రేమించాలని లేకపోతే సంగతి చూస్తానని బెదిరించినట్లు తండ్రికి చెప్పి ఏడ్చింది. అనంతరం అందరు నిద్రపోయారు. తెల్లవారుజామున 4.30 గంటలకు తిరుపతమ్మ వాటర్ వస్తున్నాయని లేచి చూడగా తన కూతురు ఇంట్లో గల కిరాణం షాపులో రేకుల కింద ఐరన్ పైపుకు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తన కూతురు మరణానికి కారణమైన రోహిత్, అతని తండ్రి స్వామి, సోదరుడు నూతన్ పై చర్య తీసుకోవాలని విజయ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.... పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కె.వి.రమణాచారిని పరామర్శించిన హరీష్‌రావు, దేశపతి శ్రీనివాస్

డా. కె.వి.రమణాచారిని పరామర్శిస్తున్న హరీష్‌రాబు, దేశపతి శ్రీనివాస్‌లు

నాంపల్లి, మే 6 ప్రభాతవార్త : మోకాలి శస్త్రచికిత్స అనంతరం పూర్తి విశ్రాంతితో కోలుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారిని తెలంగాణ శాసనసభ్యుడు, మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు, ప్రముఖ రచయిత, గాయకుడు దేశపతి శ్రీనివాస్ లు మంగళవారం ఉదయం ఆయన స్వగృహంలో పరామర్శించారు. హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని డా. కె.వి.రమణాచారి నివాసానికి వెళ్లిన హరీష్‌రావు, దేశపతి శ్రీనివాస్‌లు మోకాలి శస్త్రచికిత్స, అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. కె.వి.రమణాచారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సబితా ఇంద్రారెడ్డికి సిబిఐ కోర్టు క్లీన్ చీట్

-కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ హర్షం

అత్తాపూర్ మే 6,ప్రభాతవార్త : ఓబుళాపురం మైనింగ్ కేసులో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డికి నాంపల్లిలోని సిబిఐ కోర్టు క్లీన్ చీట్ ఇవ్వడంపై రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ పార్టీ హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తమ నాయకురాలను నిర్దోషిగా కోర్టు తేల్చడంపై సంతోషం వ్యక్తం చేశారు. సబితాఇంద్రారెడ్డి పేద ప్రజల మనిషీ అన్ని అమె దేవుడి,ప్రజల అండ ఎల్లప్పుడు ఉంటుందని పేర్కొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం : సిఐటియు

నిజాంపేట్, మే 6, ప్రభాతవార్త

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దామంటూ కార్మికులకు సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మే 20వ తేదీ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు ఉద్యోగులు పాల్గొంటారని మంగళవారం మున్సిపల్ అధికారి సక్కుబాయికి సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ల అమలును రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చెబుతున్నప్పటికీ ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. పెండింగ్ వేతనాలు గురించి కార్పొరేషన్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించిన సందర్భంగా మే రెండో తేదీ నాటికి రెండు మాసాల కార్మికుల వేతనాలు చెల్లిస్తామని కమిషనర్ హామీ మేరకు మేనేజర్ పవన్ కుమార్ యూనియన్ నాయకులకు, కార్మికులకు వెల్లడించడం జరిగింది. కానీ ఒక్క మాసం

మున్సిపల్ అధికారి సక్కుబాయికి సమ్మె నోటీసు అందజేస్తున్న చంద్రశేఖర్

వేతనం మాత్రం చెల్లించి, రెండో నెల వేతనం చెల్లించకపోవడం కార్మికులను అవమానించి నిరక్ష్యం వహించినట్లుగా యూనియన్ భావిస్తుందన్నారు. వెంటనే రెండో నెల వేతనం కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగశేషు, చిన్న, నరసింహ, మన్యం గురవయ్య, యాదగిరి, ఈశ్వరయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్‌కు సమ్మె నోటీసు

సమ్మె నోటీసును నార్సింగి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్‌కు ఇస్తున్న ఆశా వర్కర్లు తదితరులు.

నార్సింగి, మే 6 ప్రభాతవార్త : కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, ఎన్‌హెచ్ఎం ప్రైవేటీకరణను ఆపాలని, ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26.వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నార్సింగి పిహెచ్‌సి మెడికల్ అధికారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింని సిఐటియు మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఆశా వర్కర్ల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడాలని, గత రెండు దశాబ్దాల నుంచి పేదలకు ఆశా వర్కర్లు వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు ఆశా వర్కర్లపై పనిభారం పెరిగిపోయిందని, నిత్యవసర ధరలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. 2013లో ఇండియన్ లేబర్స్ కాన్ఫరెన్స్ సమావేశం ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం, పిఎఫ్ ,ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్ఎన్ఎ ప్రైవేటీకరణ చేయకూడదని తీర్మాణం చేసిందన్నారు. ఈ నెల 20.వ,తేదీన సమ్మె చేయడం జరుగుతుందని నోటీసును మెడికల్ అధికారికి అందజేశామని ప్రవీణ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అలాగే నార్సింగి మున్సిపల్ మేనేర్ నాగేంద్రబాబుకు సమ్మె నోటీసు అందజేసినట్లు తెలిపారు. కార్మికులు అనేక త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 29.కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకు రావడం అన్యాయమన్నారు. ఈ కోడ్స్ అమలైతే కార్మికుల ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారన్నారు. కార్మిక శాఖ నిర్వీర్యం అవుతుందన్నారు. కార్మికుల కనీస వేతనం 26.వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వివిధ రంగాలకు చెందిన వారిని సత్కరించడం మంచి సంప్రదాయం

ఉత్తమ మాతృమూర్తులను సత్కరిస్తున్న భీమన్న సాహితినిధి అధినేత్రి, ప్రముఖ గాయనీ హైమావతి భీమన్న

చిక్కడపల్లి, మే 6 ప్రభాతవార్త: వివిధ రంగాలకు చెందిన వారిని గుర్తించి సత్కరించడం మంచి సంప్రదాయమని భీమన్న సాహితినిధి అధినేత్రి, ప్రముఖ గాయనీ హైమావతి భీమన్న అన్నారు. మంగళవారం తెలంగాణ స్త్రీ సేవా సంస్థ అధినేత్రి డాక్టర్ గురజాడ శోభాపేరిందేవి నిర్వహణలో రానున్న మదర్-డే ని పురస్కరించుకుని విద్యానగర్ లోని ఆంధ్ర మహిళా సభ ఆధ్వర్యంలో ఉత్తమ మాతృమూర్తులు ప్రముఖ రచయిత్రి డాక్టర్ ముక్తేవి భారతి, , ఆంధ్ర మహిళా సభ ఉపాధ్యక్షురాలు డా.లక్ష్మి సుందరి, ఉత్తమ గాయని శ్రీమతి రాజ్యలక్ష్మి ని సత్కరించే కార్యక్రమం జరిగింది. సేవా కార్యక్రమాల్లో భాగంగా లబ్దిదారులకు వీల్‌చైర్, సైకిల్, చేతికర్రలను, కొంతమందికి ఆర్థిక సహాయ కార్యక్రమాలను నిర్వహించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఇదే కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. హైమావతి బీమన్న మాట్లాడుతూ సంస్థ ప్రారంభమైన ఏడాదిలోపే సేవా సహకార కార్యక్రమాలు విపరీతమైన వేగంతో చేస్తూ మార్గదర్శకంగా నిలుస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో డి.హేమలత, సంధ్య, డీ శైలజ ,అరుణ పాల్గొన్నారు

మాక్ డ్రిల్లులో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొనాలి

చిక్కడపల్లి, మే 6 ప్రభాతవార్త: కేంద్ర హోంమంత్రిత్వశాఖ బుధవారం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పౌర రక్షణకు సంబంధించిన మాక్ డ్రిల్లులు నిర్వహించాలని ఆదేశించిందని, ఇందులో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గానుగపాటి సూర్యనారాయణ శర్మ విజ్ఞప్తి చేశారు. . ఈ డ్రిల్లుల ప్రధాన ఉద్దేశం - అత్యవసర పరిస్థితుల్లో ప్రజల రక్షణకు సంబంధించిన యంత్రాంగాన్ని సమర్థంగా పనిచేయగలగేలా తయారు చేయడం అని అన్నారు. వైమానిక దాడుల హెచ్చరికల కోస

చదువుతో పాటు నృత్య పోటీలలో రాణించాలి

జాహ్నవిని శాలువాతో సన్మానిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ జంగిరెడ్డి

కీసర,మే6,ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు నృత్య పోటీలలో రాణించాలని నాగారం సెరినిటి పాఠశాల కరస్పాడెంట్ నోముల జంగిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఎనిమిదవ నృత్య,సంగీత ఛాంపియన్ షిప్ 2025లో నాగారం సెరినిటి ఉన్నత పాఠశాలకు చెందిన 10వతరగతి విద్యార్థిని జాహ్నవి ద్వితీయ బహుమతి సాధించిందన్నారు.ఈ నెల 4వ తేదీన కల్చరల్ పైన్ ఆర్ట్స్ ఫెడరేషన్ ఇండియా డార్జిలింగ్‌లో నిర్వహించిన అండర్ 20 చాంపియన్ షిప్‌పోటీలలో జాహ్నవిద్వితీయబహుమతిపొందడం చాలా అభినందించ దగ్గ విషయమన్నారు.ఈ సందర్భంగా జాహ్నవిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన కార్యదర్శి నోముల వసంత,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలు మంజూరు చేయాలని వినతి

విద్యుత్ దీపాలకై వినతిపత్రం అందజేస్తున్న కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర,మే6,ప్రభాతవార్త:నాగారంమున్సిపాలిటీపరిధిలోని వివిధ కాలనీలలో విద్యుత్ దీపాలు మంజూరు చేయాలని మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మంగళవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ శ్రీధేవికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో విద్యుత్ దీపాలువెలగకప్రజలుచాలాఇబ్బందులకు గురువుతున్నాం ´న్నారు. మున్సిపాలిటీలో విద్యుత్ దీపాల కొరత చాలా ఉందని అన్నారు.అందుకు 3వేలవిద్యుత్‌దీపాలుమంజూరు చేయాలని కోరారు.అనంతరం మున్సిపల్ సిబ్బందికిగత రెండునెలలుగా జీతాలు లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారనిఅన్నారు.వెంటనే మున్సిపల్ సిబ్బందికి జీతాలు చెల్లించాలని వినతిపత్రంఅందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

రైతులకు శాస్త్రవేత్తల అవగాహన సదస్సులు



షాబాద్,మే6,ప్రభాతవార్త:ప్రొఫెసర్‌జయశంకర్‌వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు నూతన వ్యవసాయ సాంకేతికతను అందించాలనే లక్ష్యంతో ఈ నెల 5నుండిజూన్ 13 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఏవో వెంకటేశంమంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ´మీడియాసమావేశంలోఆయన మాట్లాడుతూ.. మండలంలో మే 8నలక్మా రావుగూడ, పోలిపేట, మే16న తిమ్మారెడ్డిగూడ, మద్దూర్, మే23న ఎట్ల ఎర్రవల్లి, హైతాబాద్.మే30న మక్తగూడ, పెద్దవేడు,జూన్న రేగడిదోస్వాడ చందన్‌వెల్లి,జూన్ 13న తిర్మలాపూర్, రుద్రారం గ్రామాల్లో అన్నదాతలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని శాస్త్రవేత్తలు చెప్పిన సూచనలు, సలహాలు పాటించి అధిక దిగుబడులు పొందాలని కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

షాబాద్, మే 6, ప్రభాతవార్త: షాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం మండల పరిధిలోని ఓ పంక్షన్ హాల్ లో మంగళవారంకలుసుకొని తీపిజ్ఞాపకాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా తమ చిన్నతనంలో ఏర్పడిన స్నేహబందం ఎప్పటికి మరిచిపోలేనిదని, విడదీయరానిదని గుర్తుచేసుకున్నారు. వ్యాపార, ఉద్యోగ, కుటుంబాల రిత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన వారు ఒక్కచోటికి రావడం ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. ఈరోజుఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్స్ వీరస్వామి, యాదగిరి, నరసింహారావు, అడిపప్పా, పురుషోత్తం, పూర్వ విద్యార్థులు నర్సింహులు, శ్రీశైలం, మదన్ గుప్తా జగదీశ్వర్, మలేష్, శ్రీనివాస్, శివకుమార్, మంజుల, కుసుమకుమారి, అంజి, శివ, అంజనేయులు, రాములు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి కేంద్రాలను డిపిఎం ఆకస్మిక తనిఖీ

గుమ్మడిదల మే 6(ప్రభాతవార్త) : మండలంలోని ఐకెపి సెంటర్లను మంగళవారం జిల్లా అధికారి తనిఖీలు నిర్వహించారు. కొత్తపల్లి, కానుకుంట ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్‌డిఎ డిపిఎం జయశ్రీ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డ్స్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. కొత్తపల్లి గ్రామంలో 26 రైతుల వద్ద2460 బస్తాలు984.80 క్వింటాళ్ళు, కొనుగోలు చేయడం జరిగిందని అలాగే కానుకుంటలో 24 రైతుల వద్ద 2106 బస్తాలు842.80క్వింటాలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అకాల వర్షం కారణంగా ధాన్యం తడవకుండా ఉండేందుకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు సాధ్యమైనంత వరకు పంటను త్వరగా మిల్లులకు చేర్చే విధంగా చూడాలని దానికి అధికారుల సహకారం ఉంటుందని తెలిపారు.అనంతరం రైతులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లను పంపిణీ ఈ కార్యక్రమంలో ఏపిఎం శివకుమార్, సీసీ కృష్ణ,సీసీ మేహర్ ఉన్నిసా, బి ఓ ఏ కల్పన, కేంద్రం నిర్వాహకులు అఖిల, శోభ, పద్మ, కానుకుంట కొత్తపల్లి రైతులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా విగ్రహాల ప్రతిష్టాపన

జహీరాబాద్ (కోహీర్), మే 6, ప్రభాతవార్త: కోహీర్ మండలం చింతల్ ఘాట్‌లోమంగళవారం శ్రీదుర్గామాత, ఉరడమ్మమాతల విగ్రహాల ప్రతిష్టాపనకార్యక్రమాలునేత్రపర్వంగానిర్వహించారు.విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి రాష్ట్రసెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్‌నాయకులు డాక్టర్‌సిద్దం ఉజ్వల్‌రెడ్డి పాల్గొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వ హించగా నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు .కార్యక్రమంలోసిడిసి చైర్మన్ ముబీన్, కోహీర్, జహీరాబాద్ మండలాల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రాంలింగారెడ్డి, నర్సింహారెడ్డి, మాజీఎంపిటిసి సభ్యులుమల్లన్న పాటిల్, అశ్విన్ పాటిల్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

2లక్షల రూ. బదిలీ ద్వారా రెండవ విడత గొర్రెలను పంపిణీ చేయాలి

మేకల పెంపకందారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్య

శామీర్‌పేట, మే 6, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్లకురుమలకు 2లక్షల రూపాయల నగదు బదిలీ ద్వారా రెండవ విడత గొర్రెలను పంపిణీ చేస్తామని తమ ఎన్నికల మేనిఫేస్టోలో హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా నెరవేర్చటం లేదని మేడ్చల్ జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘంప్రధానకార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్య విమర్శించారు. మంగళవారం శామీర్‌పేటలోని మల్లన్న ఆలయం వద్ద గ్రామ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం సభ్యులతో ఆయన సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా.జిల్లా గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్యమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పశువైద్య శాలల్లో మందుల అందుబాటులో ఉండటం లేదని, రెండేళ్ల నుంచి కనీసం నట్టలమందు కూడ ఇవ్వటం లేదన్నారు.

జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు వీది కుక్కలదాడులుపెరిగాయనిదీంతోగొర్రెలు ప్రమాదబారిన పడి మృతిచెందుతు న్నట్లు ఆయన తెలిపారు. ఫారెస్ట్ అధికారుల దాడులు కూడ పెరుగుతున్న ట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు గొర్రెల కాపారులు మృతిచెందితే ఎక్స్ గ్రేషియాకూడ ఇవ్వటం లేదన్నారు. పశసంవర్ధకశాఖకు ప్రత్యేక మంత్రి లేరని, సిఎం వద్దనే ఆ శాఖ ఉందని, శాఖకు శాశ్వత డైరక్టర్ కూడ లేరని అయోమయం స్థితిలో గొర్రెల మేకల

మల్లన్న ఆలయం వద్ద గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం సభ్యులతో జిల్లా జిఎంపిఎస్ ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్య,పాల్గొన్న గొల్లకురుమల దృశ్యం

కాపరులు ఉన్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను, డిమాండ్లను పరిష్కరించాలని, లేకుంటే జిల్లావ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కొమురయ్య హెచ్చరించారు. ఈసమావేశంలో మండలకమిటీని 21మందితో ఎన్నుకోవటం జరిగిందన్నారు. అధ్యక్షులుగా పినిగంటి కుమార్, ప్రధాన కార్యదర్శిగా మోటెవేణు, గౌరవా ధ్యక్షులుబి. జాంగీర్, ఉపాధ్యక్షులుగురుకులసత్యనారాయణ,బి. సత్యనారాయణ, నర్లరాములు,సహాయకార్యదర్శిలు నర్ల స్వామి, వట్టెలగణేశ్, మేకలకుమార్, 21మందితో కమిటీని వేయటం జరిగిందన్నారు. దీనిలో మాజీ ఉపసర్పంచు నర్ల రమేశ్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంలో అధికారుల చేతివాటం

-తరుగు పేరుతో అన్నదాతలకు కుచ్చుటోపి

మనూర్, మే 6, ప్రభాతవార్త: రైతులకు మద్దతు ధరను అందిస్తూ ఆసరాగా ఉంటుందనుకుంటు న్న జొన్నల కొనుగోలు కేంద్రంలో అధికారుల చేతివాటంతో అన్నదాతలు ఆగమాగమవుతున్నారు.మనూర్‌తోపాటు ఆయా గ్రామాల్లో జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ ఏర్పాటు చేసింది. మనూర్‌లో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి తర లించిన జొన్నల నుంచి 50 కిలోల బస్తా వద్ద 1 కిలో తరుగు తీయాల్సి ఉండగా కొనుగోలు కేంద్రం అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ 50 కిలోల బస్తా వద్ద ఏకంగా 4 నుంచి 5 కిలోల తరుగును తీస్తున్నారని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పుండు మీద కారం చల్లిన చందంగా 4 నుంచి 5 కిలోల తరుగును తీయడంతో పాటు జొన్నలను తూకం చేసే తరుణంలో తమచాతుర్యాన్ని ప్రదర్శిస్తూ బస్తా నుంచి 1 కిలో వరకు జొన్నలు నేలపాలయ్యేలా చేస్తుండటంతో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కొనుగోలు కేంద్రానికి తరలించిన క్వింటాలు జొన్నలకు రూ. 3371 వస్తాయని ఆశించిన రైతులకు అయిదారు కిలోలు తరుగు, చల్లిపోవడం రూపంలో తగ్గడం ఒకవైపు కాగా మరోవైపు క్వింటాలు జొన్నలకు రూ. 80 హమాలీ ఖర్చులనువసూలు చేస్తుండటంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టించి పంటలను పండిస్తున్న అన్నదాతల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు స్పందించి కిలోకు మించి తరుగు తీయకుండా, జొన్నలు ఒలికిపోకుండా, హమాలీ చార్జీలు ప్రభు త్వమే భరించేలా చర్యలు తీసుకోవాలని రైతులు వినతి చేస్తున్నారు.

మోడల్ విద్యాసంస్థల్లో ప్రారంభమైన అడ్మిషన్లు

పుల్‌కల్, మే 6, ప్రభాతవార్త: మండల పరిధిలోని బస్వాపూర్‌లోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశా నికి అడ్మిషన్‌ల ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ పివి కళ్యాణనచక్రవర్తి పేర్కొన్నారు. మే 20వ తేదీవరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవచ్చు న్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను ఈ నెల 26న నోటీసు బోర్డులో పెడతామని చెప్పారు. ఈ నెల 27 నుంచి 31వ తేదీ వరకు సర్టిఫికెట్‌ల ధృవీకరణ, ప్రవేశ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఎస్ఎస్‌సిలో పొందిన మెరిట్ ఆధారంగా, రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం కొనసాగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు బుక్స్, ఈపాసెట్, నీట్‌లకు కోచింగ్, కేరీర్ కౌన్సెలింగ్, బాలికలకు వసతిగృహం సౌకర్యం, ఆపేరల్, ఆగ్రికల్చర్ లో వృత్తిపరమైన కోర్సులు అదనంగా అందుకుంటారన్నారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

అభివృద్ధికి కేంద్రం ఆర్థిక సహాయం అందించాలి

-టిపిసిసి ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ భీంరావునాయక్

సిర్గాపూర్, మే 6, ప్రభాతవార్త: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాల్సి ఉంటుందని టిపిసిసి ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ భీంరావునాయక్ అన్నారు. మంగళవారం భీంరావునాయక్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న 19 రాష్ట్రాలలో అమలుకాని సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని గుర్తుచేశారు. తెలంగాణ వాస్తవ విషయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడితే ఎంపి బండి సంజయ్ తెలంగాణ పరువును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీస్తున్నారని మాట్లాడటం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా గుండు సున్నా పెట్టినప్పుడు 4 కోట్ల ప్రజల ఆత్మ గౌరవ గురించి బండి సంజయ్ మాట్లాడితే బాగుండేదని చురకలంటించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 7 కోట్ల రూపాయలు అప్పు చేసినప్పుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న బండి సంజయ్ ఏ ఒక్క రోజు నోరు మెదపలేదని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, రైతులకు రుణమాఫీ, రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతిపై 500 రూపాయల మాఫీ, వరి ధాన్యంపై 500 రూపాయల బోనస్‌ల గురించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదికి చెప్పాలని బండి సంజయ్‌కు భీంరావు నాయక్ సూచించారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో మాధవానంద స్వామి పూజలు

సదాశివపేట, మే 6, ప్రభాతవార్త: పట్టణంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయాన్ని మంగళవారం తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతిస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మాధవానంద సరస్వతి స్వామిని 1983-84 విద్యా సంవత్సరంలో 10వ తరగతిని పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. భక్తులు ఆలయంలో పూజలు నిర్వహించి మాధవానంద సరస్వతిస్వామిని దర్శించుకుని ఆశీర్వచనాలు అందుకున్నారు. కార్యక్రమంలో మనోహరశర్మ, నారాయణ రావు పంతులు, సత్యనారాయణ కులకర్ణి, ఆయ్యప్ప పంతులు ఉన్నారు.

ఉజలంపాడ్‌లో ట్రాలీ చోరీ

సిర్గాపూర్, మే 6, ప్రభాతవార్త: గుర్తు తెలియని వ్యక్తులు ట్రాలీని చోరీ చేసిన సంఘటన మండల పరిధిలోని ఉజలంపాడ్ గ్రామ శివారలో శనివారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం... ఉజలంపాడ్ గ్రామ శివారులో రూప్లానాయక్ తండా పరిధిలోని జొన్న చేనులో జాదవ్ పర్‌లాల్ శనివారం సాయంత్రం ట్రాక్టర్ ట్రాలీని పెట్టి ఇంటికి వెళ్లి రాత్రికి 9 గంటలకు వచ్చే సరికి ట్రాలీ కానరాలేదన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. సిసి టీవిలో ట్రాలీని తీసుకుపోతున్న దృశ్యాలు నిక్షిప్తమయ్యాయని, ట్రాలీని గుర్తిస్తే పోలీసులు సమాచారం అందించాలని ఎస్ఐ వివరించారు.

పాకిస్తానీలను పంపివేయాలి : బిజెపి

న్యాల్‌కల్, మే 6, ప్రభాతవార్త: మండలంలో పాకిస్తానీలు, ఉగ్రవాదులు అక్రమంగా నివాసం ఉంటే పంపివేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్లేశ్ గంగ్వార్ పేర్కొన్నారు. మంగళవారం న్యాల్‌కల్‌లోని రెవెన్యూ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మల్లేశ్ గంగ్వార్ మాట్లాడుతూ న్యాల్ కల్ మండలం కర్నాటక రాష్ట్రానికి సరిహద్దులో ఉన్నందున ప్రతి గ్రామం లో తనిఖీలు చేసి పాకిస్తానీలు అక్రమంగా నివాసం ఉంటే గుర్తించి భారత దేశం నుంచి తరమికొట్టాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో కొత్తవారు, అను మానస్థులు ఉంటే రెవెన్యూ, పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు మల్లేశ్ గంగ్వార్ సూచించారు.కార్యక్రమంలో నాయకులు ఓంకార్ యాదవ్, రాహుల్ పాలీంకార్, బిజిలిపూర్ నవీన్‌కుమార్, శ్రీకాంత్‌ముది రాజ్, ఓనంరెడ్డి, లక్ష్మారెడ్డి, మహేష్, వీరన్న, బిజెవైఎం మండల అధ్య క్షుడు సునార్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

సదాశివపేట, మే 6, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 20వ తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం అన్నారు. మంగళవారం పట్టణంలోని కార్యాలయంలో సమ్మె గోడపత్రికను మల్లేశం ఆవిష్కరించి ప్రసంగించారు. సదాశివపేట ప్రాంతంలోని కార్మికులు సమ్మె లో పాల్గొని సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వి.ప్రవీణ్‌కుమార్, నాయకులు మల్లేశం, శ్రీనివాస్, సత్యనారాయణ, మోహన్‌చారి, రవి, పాండురంగం, శ్రీనివాస్‌గౌడ్, ప్రసాద్, రవికుమార్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లో రైతు ముగింట్లోకి శాస్త్రవేత్తలు

సదాశివపేట, మే 6, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆత్మకూర్‌లో మంగళవారం శాస్త్రవేత్తలు రైతు ముంగిట్లోకి చేరుకుని వ్యవసాయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రైతులు సాగు చేసుకుంటున్న చెరుకు, వరి పత్తి తదితర పంటలు అధిక దిగుబడి సాధించేందుకు బసంత్‌పూర్‌లోని వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ విజయకుమార్, శాస్త్రవేత్త విజయలక్ష్మి, ఏడిఎ వెంకటలక్ష్మి, గణపతి చెక్కర కర్మాగార కేన్ జనరల్ మేనేజర్ కృష్ణమోహన్, మండల వ్యవసాయ అధికారి రమేష్ రైతుల చెంతకు చేరుకుని వ్యవసాయంలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై వివరించారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్‌రెడ్డి, ఆత్మకూర్ క్లస్టర్ ఏఈఓ శ్రీదేవి, ఆత్మకూర్ మాజీ సర్పంచ్ గంగన్న, మార్కెట్ కమిటి డైరెక్టర్ యూసుఫ్, రైతులు పాల్గొన్నారు.

నల్లవల్లి గ్రామంలో...

గుమ్మడిదలమే6(ప్రభాతవార్త) : మండల పరిధిలో నల్లవల్లి గ్రామంలో అన్నారం పురపాలక వార్డు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిసభావత్‌రాములునాయక్ (తెలంగాణా వ్యవసాయ కమిషన్ మెంబర్) ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డా,కె.సుమాలిని మాట్లాడుతూ యూరియా వాడకం తగ్గించడంవల్ల ´సంచాలకులు పటాన్ చెరువు వ్యవసాయ డివిజన్) మాట్లాడుతూ వరిపంటల సాగులో వేదజల్లే పద్ధతి గురించి వివరించారు. ముఖ్య అతిథి రాములు నాయక్ పాల్గొని మాట్లాడుతూ పంట మార్పిడి చిరుధాన్యాలు సాగుచేయడం ద్వారా నేల మానవ ఆరోగ్యాన్ని పెంపొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ దయాకర్ రెడ్డి, డైరెక్టర్ జయశంకర్‌గౌడ్, మండల వ్యవసాయ అధికారి డి.ీ శ్రీనివాస ´రావు, శాస్త్రవేత్తలుడాక్టర్‌హేమలతజానకి,ఏఈఓనిఖిత, ప్రణవి,టీచింగ్ అసోసియేట్ స్రవంతవ్యవసాయవిద్యార్థులురైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విఫలమైన మేనిఫెస్టోను

గడపగడపకు తీసుకెళ్లండి : మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి

పాపన్నపేట, మే 6, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు పరచడంలో ప్రభుత్వం విఫలమైన విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడపగడపకు తీసుకవెళ్లాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటినుండే పార్టీ నాయకులు కార్యకర్తలు తమ తమ గ్రామాల్లో కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి ప్రధాన హామీలలో పెన్షన్ను అన్ని రకాల పెన్షను 2000 రూపాయల నుంచి 4000 రూపాయలు వరకు పెంచడం, అదేవిధంగా కళ్యాణలక్ష్మి పథకంలో అదనంగాతులంబంగారం ఇవ్వడం ,మరీ ముఖ్యంగా రైతులకులక్ష్మి అనే పథకంలో ప్రతి మహిళలకు నెలకు 2500 ఇవ్వడం వీట న్నిటిని ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. అధికారం చేపట్టి సుమారు 16 నెలలు గడుస్తున్న అమలు చేయకుండా పథకాల నియమ నిబంధనలు మార్చుకుంటూ , కాలయాపన చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వీటిని ప్రజలను వివరించి ప్రజలకు తెలియజేసి వారందరినీ కూడా బిఆర్ఎస్ పార్టీ వైపుకు మళ్ళించే దిశగా కార్యకర్తలు . నాయకులు కృషి చేయవలసిందిగా మరీ ముఖ్యంగా కొత్త ఓటర్ నమోదు కార్యక్రమంలో కూడా మీరందరూ కూడా చురుకుగా పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి

మెదక్ అర్బన్, మే 6, ప్రభాతవార్త: ఉద్యోగ ఉపాధ్యాయుల, విశ్రాంత ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని పిఆర్‌టియు టిఎస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుంకరి కృష్ణ, సామ్యనాయక్ మంగళవారంమెదక్‌లో మాట్లాడుతూ 5 డిఏలను వెంటనేవిడుదల చేయాలని, సిపిఎస్ విధానం రద్దుచేసి, ఒపీఎస్ విధానం అమలు పరచాలని, జీవోనెంబర్317 బాధితులకు న్యాయం చేయాలనిపేర్కొన్నారు.ముఖ్యమంత్రి సోమవారం విలేకరుల సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల నాయకుల గురించి మాట్లాడుతూ వారు చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. సబ్ కమిటీతోఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో వెంటనే చర్చలు జరపాలని, నెలకు 500 కోట్లు ఉద్యోగ ఉపాధ్యాయుల, విశ్రాంత ఉపాధ్యాయులకు సంబంధించి బకాయిలు విడుదల చేస్తామని ప్రకటించిన ఇంతవరకు ఒక్క రూపాయివిడుదల చేయకపోవడం సమంజసం కాదనివాపోయారు.

రెండుసంవత్సరాల నుండిఉద్యోగ ఉపాధ్యాయుడు దాచుకున్న జిపీఎఫ్ డబ్బులు కూడా విడుదల చేయకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు అడ గడం తప్పా అని వారు ప్రశ్నించారు. ఎన్నికల హామీలభాగంగానే స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన డీఏలను విడుదల చేయకపోవడాన్ని వారు తప్పుపట్టారు. వెంటనే ఉద్యోగఉపాధ్యాయుల, విశ్రాంత ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్‌బిల్లులు,దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని మంగళవారం మెదక్‌లో ఒక ప్రకటనలలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్.మల్లారెడ్డి, మెదక్ పట్టణ, పరిసర ప్రాంతాల బాధ్యులు శిరేగే చంద్రశేఖర్, ఇమ్మడి సంతోష్‌కుమార్, వీరేశం, నరేందర్ రెడ్డి, ఎగొండ,హరిబాబు, పంతులు రాజు,సుభాష్ రెడ్డి,సురేష్, యాదవరెడ్డి, మార్గం సిద్ధిరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా మజ్జిగ పంపిణి

మజ్జిగను పంపిణి చేస్తున్న సీనియర్ వైద్యులు దొంతు పుల్లయ్య

ఆమనగల్లు,మే6, ప్రభాతవార్త: ఆమనగల్లుసత్యసాయిసేవాసమితి ఆధ్వర్యంలో సత్యసాయి భక్తులు మంగళవారం ఈశ్వరమ్మ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. భగవాన్ సత్యసాయి మాతృమూర్తి ఈశ్వరమ్మ పేరిటప్రతిఏడాదిమే6న ఈశ్వరమ్మ దినోత్సవం జరుపుకుంటారు. ఈశ్వరమ్మ డే పురస్కరించుకుని సత్యసాయి భక్తులు సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. బస్టాండ్ ఆవరణలో సత్యసాయి స

పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటా

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

కొండపాక, మే 6, ప్రభాతవార్త : అకాలవర్షాలకు, గాలివానలకు దెబ్బతిన్న పంటల వివరాలను త్వరగా సేకరించి ప్రభుత్వానికి అందిస్తామని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలికట్ట గ్రామ రైతులు అకాల వర్షం, గాలివానతో నష్టపోయిన వరి పంటలను, రవీంద్రనగర్, విశ్వానాథ్‌పల్లిలో మామిడితోటలో రాలిపోయిన మామిడి పంటను రెవెన్యూ, ఉద్యానవన, వ్యవసాయ శాఖాల అధికారులతోకలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పంట, మామిడి తోటలకు ఎంత నష్టం జరిగిందో అధికారులను, రైతులను అడిగి తెలుసుకున్నారు. అర్థికంగా రైతులకు ఎంత నష్టం జరిగిందని తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టం జరిగిన వివరాలను త్వరగా అందించాలని సూచించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖాల అధికారులు సేకరించిన వివరాలను ప్రభుత్వానికి పంపించి, పంట నష్ట పరిహారం రైతులకు అందించేలా చర్యలు తీసుకుంటామని అయన హామి ఇచ్చారు. అయన వెంట జిల్లా ఉద్యానశాఖ అధికారి సువర్ణ, కొండపాక తహసీల్దార్ దిలిఫ్‌కుమార్, వ్యవసాయ శాఖ ఎడి, ఎఒ శివరామకృష్ణ, ఎఈఒ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వసరి లింగరావు, అయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఆర్‌వైవి దరఖాస్తులను పరిశీలించిన జడ్పీ సీఈఓ

అల్లాదుర్గం, మే 6, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని మంగళవారం జడ్పీ సీఈఓ సిహెచ్ ఎల్లయ్య సందర్శించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 874 మంది నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో ఆర్‌వైవి పథకంలో లబ్దిపొందేందుకు దరఖాస్తులు చేసుకోగా ఆన్‌లైన్ దృవపత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించిన 806 ధరఖాస్తులను పరిశీలించారు. 68మంది ఆన్‌లైన్ ధరఖాస్తు పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో అందచేయాల్సి ఉందని సిహెచ్ ఎల్లయ్య పేర్కొన్నారరు. అందిన ధరఖాస్తులను బ్యాంక్ అధికారులు పరిశీలించి గతంలో రుణాలు తీసుకున్నా లేదా అని పరిశీలిస్తారన్నారు. బ్యాంక్ అధికారులు పరిశీలించిన ధరఖాస్తులను కలెక్టర్ కార్యాలయానికి పంపడం జరుగుతుందన్నారు. కలెక్టర్ కార్యాలయం నుంచి జారీ అయిన ధరఖాస్తు దారులు రునాలను అందుకుంటారని ఎంపిడిఓ చంద్రశేఖర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్టీ కార్పోరేషన్ ప్రతినిధి యాదయ్య, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంటనసజ్జత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌డి పట్టాను అందుకున్న గణపతిరావు

న్యాల్‌కల్, మే 6, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పిహెచ్‌సి)లో ఆయుర్వేద డాక్టర్‌గా సేవలు అందిస్తున్న డాక్టర్ గణపతిరావు భగంధర వ్యాధితో పలాశక్షర సూత్ర చికిత్స అంశం పై చేసిన పరిశోధనకు కర్ణాటక రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్ పిహెచ్‌డి పట్టాను అందచేశారు. మంగళవారం కర్ణాటకలోని రజీవ్ గాంధీ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో 27వ వార్షిక ఉత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గణపతిరావు పిహెచ్‌డ పట్టాన అందుకున్నారు. పిహెచ్‌డి పట్టాను అందుకున్న డాక్టర్ గణపతిరావును పిహెచ్‌సి డాక్టర్లు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

కలెక్టర్‌తో పాటు అధికారులకు సమ్మె నోటిస్ అందజేత

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను ఈనెల 20న జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌తోపాటు సహా జిల్లా అధికారులకు నోటీసులు ఇచ్చినట్లు...సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, ఎఐటియూసి జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, బిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి మంచ నర్సింలు, హెచ్‌ఎంఎస్ జిల్లా అధ్యక్షులు మల్లేశంలు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ మనుచౌదరి, డిపిఓ, డిఆర్‌డిఓ, డిడబ్ల్యుఓ, మెప్మా పిడి, డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎసిఎల్ తదితరులకు కార్మిక సంఘాల నాయకులు సమ్మె నోటీసులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కారు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుందన్నారు.

తోటపల్లి సాగునీటి రిజర్వాయర్ కోసం సేకరించిన

వ్యవసాయ భూములను తిరిగి ఇవ్వాలి

కోహెడ, మే 6, ప్రభాతవార్త : తోటపల్లి సాగు నీటి రిజర్వాయర్ కోసం సేకరించిన వ్యవసాయ భూములను తిరిగి ఇవ్వాలని కోరుతూ మంగళవారం రాంచంద్రపూర్ గ్రామస్తులు కలెక్టరేట్‌లో కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరిని కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి భూముల సమస్యను వివరించగా ఆయన ఆదేశాలమేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అంద జేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ భూముల సమస్య లను మంత్రితోపాటు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. మూడురోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో పంటలు, తోటలు నష్టపోయిన రైతులను అదు కోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. అధికారుల నుంచి నివేదిక తెప్పించు కొని నష్టపోయిన రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చినట్లు చెప్పారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బస్వారాజ్ శంకర్, బినవేణి రామస్వామి, బినవేణి ఐలయ్య, బొబ్బల మహేందర్‌రెడ్డి, బినవేణి రామస్వామి, బినవేణి లక్ష్మణ్, బొబ్బల దామోదర్‌రెడ్డి, భారతవ్వ, కనకవ్వ, రమేష్, నరేందర్‌రెడ్డి, సుధాకర్, హరీష్, మురారీ, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బత్తుల రాజు, రైతులు పాల్గొన్నారు.

పేదలకు ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే

పటాన్‌చెరు, మే 6, ప్రభాతవార్త: టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కోటీ 70 లక్షల రూపాయలతో ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 70 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వందపడకలతో ఏర్పాటుచేస్తున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులసంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఆస్పత్రి నిర్మించి దశాబ్దకాలం కావడంతో పైపులైన్లు, డ్రైనేజీలు, డోర్లు, ఫ్లోరింగ్ మర మ్మతులకు ప్రభుత్వం ఇటీవల రూ. 70 లక్షలు మంజూరు చేయడం జరి గిందని తెలిపారు. ఈ నిధులతో పాటు ఏరియా ఆసుపత్రి పక్కనే నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిధుల నుండి మరో కోటిరూపాయలు ఏరియా ఆసుపత్రి మరమ్మతుల కోసం కేటాయించబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆస్పత్రి సలహా సంఘం కమిటీ సభ్యులు కంకర సీనయ్య, ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, టీఎస్ఎంఐడిసి ఏఈ రవీందర్ రెడ్డి, ఆస్పత్రి ఆర్ఎంవో ప్రవీణ, డాక్టర్ సల్మా, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లకు చిక్కిన వ్యాపారి

రెట్టింపు డబ్బులు ఇస్తామంటే ఆశతో అధిక డబ్బులు కోల్పోయిన బాధితుడు

దుబ్బాక, మే 6, ప్రభాతవార్త: పెట్టిన పెట్టుబడులకు తక్కువ కాలంలో రెట్టింపు డబ్బులు వస్తాయంటూ సైబర్ మోసగాళ్లు చెప్పిన మాయ మాటలు నమ్మి ఒక వ్యక్తి 1,74,999 రూపాయల కోల్పోయిన సంఘటన దుబ్బాక పట్టణంలో మగళవారం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు కథనం ప్రకారం... దుబ్బాక పట్టణానికి చెందిన మహమ్మద్ సలాం అనే చిరు వ్యాపారి గత సంవత్సరం అక్టోబర్ చివరిలో అమీలియా అనే ఒక గ్రూప్ నుంచి తన సెల్ ఫోన్‌కి ఒక లింక్ వచ్చింది. లింక్‌ని క్లిక్ చేసి చూడగా డబ్బులు పెట్టుబడి పెడితే తక్కువ కాలంలో రెట్టింపు డబ్బులు వస్తాయని వివరాలు ఉన్నాయి. దీంతో బాధితుడు లింక్‌లో ఉన్న స్కానర్‌కు మెదటగా 30 వేలు పంపగా వెంటనే 60 వేలు రూపాయలు వచ్చాయి. మరో సారి 30 వేలు పంపగా మళ్లీ వెంటనే 30 వేలు రావడంతో బాధితుడు ఆఫర్ ముగుస్తుందనే అత్యాశతో పలుదపాలుగా 1లక్ష 74 వేల 999 రూపాయలను లింక్‌లో ఉన్న స్కానర్‌కి పంపగా అక్కడి నుండి ఏలాంటి స్పందన లేకపోవడంతో మోసపోయానని ఆలస్యంగా గుర్తించాడు. అనంతరం బాధితుడు 1930కి సమాచారం అందించడంతో దాదాపు 70 వేల రూపాయలు ఫ్రీజ్ చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంగరాజు మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు పంపించిన లింక్‌లు ఓపెన్ చేయవద్దన్నారు.

పంటల సాగులో యూరియా వాడకం తగ్గించాలి

కొడంగల్,మే 6ప్రభాతవార్త

పంటల సాగులో రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామంలోని రైతువేదికలో వ్యవసాయ పరిశోధన కేంద్రం తాండూర్, ఏరువాక కేంద్రం అద్వర్యంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొడంగల్ పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, మార్కెట్ కమిటీ చైర్మేన్ అంబయ్యగౌడ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త టి.లక్ష్మణ్ మాట్లాడుతూ రైతులు అధిక మొత్తంలో యూరియా వాడుతున్నారని దాన్ని తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యూరియా వాడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని దీర్ఘకాలిక ఉత్పాదకత తగ్గుతుందన్నారు. యూరియా వాడకం తగ్గించడంతో సాగు ఖర్చు కూడ తగ్గుతుందని వివరించారు. తాండూర్ వ్యవసాయ పరిశోశన కేంద్రం శాస్త్రవేత్త టి.రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రసాయనాలను అధికంగా వాడడం వల్ల నేలతల్లి ఆరోగ్యం దెబ్బతింటుందని వివరించారు. అలాగే మనం పిచికారి చేసే పురుగుల మందుల ప్రభావం వల్ల రైతులకు మేలు చేసే వానపాములు, మిత్ర పురుగులు కూడ చనిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ డివిజన్ ఏడీఏ శంకర్ రాథోడ్ మాట్లాడుతూ చిత్తనం గాని ఎరువులు గాని కొనే సమయంలో రసీదులు తప్పకుండా తీసుకోవాలని ఆ రసీదులను భద్రపరిచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అద్యక్షులు శివకుమార్‌గుప్త, ఏఎంసీ అద్యక్షులు అంబయ్యగౌడ్ మాట్లాడుతు రైతులు రసాయనిక ఎరువులను వాడడం తగ్గించి సేంద్రీయ ఎరువులను వాడీ ప్రకృతిని కాపాడాలన్నారు. సాగునీటిని ఆదా చేసి తర్వాత తరాలకు అందించాలన్నారు. బిందు సేద్యం లాంటి పద్ధతులు పాటించాలని, అలాగే వ్యవసాయ శాస్త్రవేత్తలు సిఫారసు చేసిన మోతాదులో ఎరువులు వాడాలన్నారు. అధికంగా రసాయన ఎరువులు వాడడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. మండల వ్యవసాయ అధికారి తులసి మాట్లాడుతూ పంట మార్పిడి తప్పనిసరి అని రైతులకు వివరించారు. పంట మార్పిడి చేయడం వల్ల భూమి యొక్క సారం పెరుగుదల అలాగే పురుగులు, తెగుళ్ళ యొక్క జీవిత చక్రాలను విచ్ఛిన్న చేయబడుతాయని, తద్వారా వాటి బెడద తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికాకరులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త

నేడు నందిగామకు రాష్ట్ర ఐటి మంత్రిరాక

-ఉమ్మడిమండలాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం

మేకగూడలో ప్రారంభంకానున్న గ్రామ పంచాయతీ నూతనభవనం

నందిగామ, మే 7, ప్రభాతవార్త:

నందిగామ, కొత్తూరు ఉమ్మడి మండలాల్లో నాట్కో ట్రస్ట్ సౌజన్యంతో రూ. 5కోట్లనిధులతో నిర్మించిన పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్‌కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు బుధవారం ఉదయం 9గంటలకు రానున్నట్లు నాట్కో ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ముందుగా నందిగామ మండలం సిడితాండ పరిధిలో ఉన్న తాటిగడ్డ తండాలో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని మంత్రి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తోకలిసి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మేకగూడలో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతనభవన నిర్మాణం, సంఘీగూడ, నందిగామలో అంగన్వాడీ కేంద్రాలతోపాటు కొత్తూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నూతనభవన నిర్మాణాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

ఉప్పరిగడ్డలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు

-హాజరైన బిఆర్ఎస్ యువనేత, మాజీ ఎంపిపి రవీందర్‌యాదవ్

ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మాజీ ఎంపిపి రవీందర్‌యాదవ్, తదితరులు

షాద్‌నగర్ రూరల్, మే 6, ప్రభాతవార్త:

రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఉప్పరిగడ్డ తండా గ్రామ పంచాయతీ మక్తలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమానికి బిఆర్ఎస్‌పార్టీయువనేత, మాజీఎంపిపి రవీందర్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, స్థానిక మాజీ సర్పంచి సుమిత్రాచందునాయక్, నాయకులు వీరేషంగుప్త, మోబిన్‌ఘోరీ, రవిగౌడ్, నగరం శ్రీను, బాల రాజు, భోజ్యా, జహంగీర్, ఖాజా, ఆలీంపాష, సత్తార్‌పాష తదితరులు పాల్గొన్నారు.

నేడు కరెంట్ బంద్

మేడ్చల్, మే 6, ప్రభాతవార్త:

గుండ్లపోచంపల్లి మున్సిపల్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కండ్లకోయ, సాయిగీతాశ్రమం ఫీడర్‌లో నేడు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ విజయ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేడు ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు కండ్లకోయ గ్రామం, కండ్లకోయ మెయిన్ రోడ్ సుతారిగూడ గ్రామం, రైల్వే ట్రాక్ రోడ్, సర్వీస్ రోడ్, సోమినయా ఇండస్ట్రీస్, లక్ష్మీ ఇన్‌ఫ్రా, ప్రెస్టేజ్ పార్క్, జయదర్శిని, కార్తీక్‌రెడ్డి గోదాం, గీతాంజలీ స్కూల్ ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని తెలిపారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాకిస్తాన్ దేశీయులను బహిష్కరించాలి

తహసీల్దార్ వినతిపత్రం అందజేస్తున్న బిజెపినేతలు

చౌడాపూర్, మే 6, ప్రభాతవార్త:

భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ దేశీయులను, బంగ్లాదేశ్ దేశీయులను దేశం నుండి బహిష్కరించాలని బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్‌చేస్తూ, మండల తహసీల్దార్ ప్రబులుకి వినతిపత్రం అందజేశారు. పాకిస్తాన్ మద్దతుతోనే ఉగ్రవాదులు కాశ్మీర్, పహాల్గామ్ మతోన్మాద దాడికి పాల్పడడంతో 26మంది అమాయకపౌరులు ప్రాణాలు కోల్పోయారని, పాకిస్తాన్ తీవ్రవాదులను మట్టికరిపించేందుకు, భారతప్రధాని నరేంద్రమోడీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మునుపెన్నడూ లేనివిధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని సంకల్పించారు. కార్యక్రమంలో వికారాబాద్‌జిల్లా కార్యవర్గసభ్యులు బందయ్య, వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకులు మల్లికార్జున్, పురుషోత్తం, మండలనాయకులు రాజశేఖర్, వెంకటేష్, మాసయ్య, మల్లేష్, బాల్రాజ్, రాజు, హనుమంతు, తరుణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరుతూ మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన

మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు

మేడ్చల్, మే 6, ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులైన నిరుపేదలకు స్థానం కల్పించడం లేదని ఆరోపిస్తూ మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం ముందు 11వ వార్డు ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజాపాలనలో అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి చెబుతుండగా మేడ్చల్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ నాయకులు మాత్రం వారి బందువులను అర్హులుగా చూపించి, నిజరమైన అర్హులమైన తమలాంటి నిరుపేదలకు అనర్హులను చేయడం సిగ్గుచేటని ఆరోపించారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు నల్లవల్లి నరేష్, పానుగంటి కిరణ్, నర్సింగ్, మంజుల, రేఖ, సంతోషి, ప్రభావతి, సంధారాణి, ఉమా, పుష్ప, ప్రమీల, విష్ణు, భారతి, లక్ష్మీ, యాదమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

మతి స్థితిమితం లేని వ్యక్తిపై దాడి అమానుషం

చిన్నశంకరంపేట, మే 6,ప్రభాతవార్త: మతిస్థిమితం లేని యువకుడిపై దాడి చేయడం అమానుషమని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగం మాదిగ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేజరేని గ్రామంలో బుడగజంగం కులానికి చెందిన మతిస్థిమితంలేని యువకుడు ఆంజనేయస్వామి గుడిలోకి ప్రవేశించాడనే కారణంతో దాడిచేయడం సరికాద న్నారు. కాళ్లు,చేతులు కట్టి, బట్టలు తీసేసి నగ్నంగా ఊరేగించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. దాడి చేసినవారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

నిబంధనల ప్రకారమే అర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు

-స్టేట్ హౌసింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్

సమావేశంలో మాట్లాడుతున్న గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 6, ప్రభాతవార్త: మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక, ధ్రువీకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడిఓ, ధ్రువీకరణ గెజిటెడ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ గౌతం అధికారుల ను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు అర్హులైన పేదలకు చెందాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ద్వారా వచ్చిన జాబితాల ఽ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి కుటుంబాల స్థితిగతుల ఽ పరిశీలించి పారదర్శకంగా జాబితాల ఽ రూపొందించాలని అధికారులకు సూచించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల ఽ ఎంపికప్రక్రియ చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జాబితాల ధ్రువీకరణ ప్రక్రియ ఽకూడా వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సుధీర్, హౌసింగ్ పి.డి క్రిష్ణయ్య, డీఆర్‌డిఓ శ్రీనివాస్, డీఎస్‌హెచ్‌ఓ సత్తార్, హౌసింగ్ డిఇ, ఎఇలు పాల్గొన్నారు.

కొడంగల్, మే 6, ప్రభాతవార్త:

కొడంగల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల వెరిఫికేషన్ అర్హత మేరకే చేపట్టడం జరిగిందని మేనేజింగ్ డైరెక్టర్ హౌసింగ్ వి.పి గౌతమ్ అన్నారు. మంగళవారం కొడంగల్ నియోజక వర్గంలో పర్యటించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపనులను మేనేజింగ్ డైరెక్టర్ హౌసింగ్ వి.పి.గౌతమ్ పరిశీలించారు. కొడంగల్ మున్సిప్ పరిధిలో మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మాణం జరుగుతున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ కమిటీలచే ప్రతిపాదించిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల వెరిఫికేషన్ పూర్తి అయిన వాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాలని, అర్హత మేరకే ఇందిరమ్మ వెరిఫికేషన్ జరగాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన లబ్దిదారులతో మాట్లాడారు. అదేవిధంగా మండల పరిధిలోని హుస్సేన్‌పూర్ గ్రామంతో పాటు దుద్యాల మండలంలోని సంగాయపల్లి గ్రామాల్లో మొదటివిడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి తగు సూచనలు, సలహాలు చేశారు. ఈపర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్‌బాబు, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, పిడి హౌసింగ్ కృష్ణయ్య, తహసీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, డిప్యూటీ ఈఈ చందర్‌నాయక్, ఎంపిడిఓ ఉషశ్రీ, మహేష్ తదితరులున్నారు.

విద్యార్థులతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్ల శ్రీకాంత్

షాద్‌నగర్, మే 6, ప్రభాతవార్త:

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో ఫీజులు చెల్లించనిదే పరీక్షలు నిర్వహించమని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు చెప్పడంతో యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికే రెండు మూడు సార్లు పరీక్షలు వాయిదా పడ్డాయని, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలతో యూనివర్సిటీ అధికారులు చర్చలు జరిపి డిగ్రీ పరీక్షలు వెంటనే నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వడ్ల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే విద్యాసంవత్సరం ముగిసిందని, పరీక్షలు పూర్తికాకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లడం, పోటీ పరీక్షలకు సిద్ధమవడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పరీక్షలు నిర్వహించాలని, లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వడ్ల శ్రీకాంత్ హెచ్చరించారు.

పదోన్నతిపై వెళుతున్న ఏడిఏకు ఘనసన్మానం



ఏడిఏ రాజారత్నంను సన్మానిస్తున్న అధికారులు, డీలర్లు తదితరులు

షాద్‌నగర్ రూరల్, మే 6, ప్రభాతవార్త:

షాద్‌నగర్ నియోజకవర్గంలో చాలా కాలంగా రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అనేకసేవలు అందించిన ఏడిఏ రాజారత్నం పదోన్నతిపై నారాయణపేట జిల్లాకు బదిలీపై వెళుతున్నారు. ఈసందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని డీలర్లు వివిధమండలాల అగ్రికల్చర్ అధికారుల ఆధ్వర్యంలో ఘనసన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు అధికారులు, డీలర్లు అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ (ఆత్మ)లో డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్‌గా పదోన్నతిపొంది నారాయణపేటకు బదిలీపై వెళుతున్న రాజారత్నంను ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు అధికారులు మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఏడిఏ రాజారత్నం ఎన్నోసేవలనందించి నేడు పదోన్నతిపై నారాయణపేటకు వెళ్లడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వ్యవసాయశాఖలో మరిన్ని పదవులు అధిరోహించి తమకు ఆదర్శంగా నిలవాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వ్యవసాయశాఖ అధికారి నర్సింహ్మారావు, మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయాధికారి వెంకటేష్, షాద్‌నగర్ నియోజకవర్గంలోని వివిధమండలాల ఏఓలు నిశాంత